
'అవినీతి, అసత్య వార్తలు క్యాన్సర్ కన్నా ప్రమాదకరం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 34 (10+8+16)+12 వెల: ₹ 4.00

సంపుటి: 7 సంచిక: 130


# తక్కువ ఖర్చుతో ఎంబీబీఎస్

బంజారాహిల్స్: బెలారస్‌లో తక్కువ ఖర్చుతో వైద్యవిద్య పూర్తి చేయవచ్చని ఆ దేశపు దౌత్యవేత్త షెర్గెయ్ ట్రాట్యూస్యాక్ అన్నారు. మెడిసిన్ చదివే వారికోసం ఎన్నో అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. మెడిక్ అబ్రాడ్ సంస్థ ఆధ్వ ర్యాన బుధవారం బంజారాహిల్స్‌లోని తాజ్‌దక్కన్ హోటల్‌లో బెలారస్‌లో వైద్య విద్య అవకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి



సమావేశంలో మాట్లాడుతున్న బెలారస్ దౌత్యవేత్త....

ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నాలుగు యూనివర్సిటీల్లో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయన్నారు. యూరప్ మధ్య భాగంలో ఉన్న తమ దేశంలో ఏటా 70 దేశాల నుంచి 12 వేల మందికిపైగా విద్యార్థులు మెడిసిన్ చదువుతున్నారన్నారు. భారత్ నుంచి కూడా ఎక్కువ మంది విద్యార్థులు తమ దేశంలో విద్యనభ్య సించేందుకు అవకాశాలున్నాయన్నారు. ఇతర యూరప్ దేశాలతో పోలిస్తే బెలారస్‌లో వైద్య విద్యకు తక్కు వగా ఖర్చవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బెలారస్‌కు చెందిన వీటెస్ యూనివర్సిటీ వైస్ డీన్ ఎలీనా బెలికోవా, ఆ సంస్థ మెడికో అబ్రాడ్ మేనేజింగ్ పార్ట్‌నర్ వి. రాజారాం పాల్గొన్నారు.